# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 74 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | సోమవారం 05 మే 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 74 05-05-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-




ఒంగోలులో ఘోర రోడ్డు ప్రమాదంలో

ఐదుగురు దుర్మరణం

3 లో..




## ఈ నెలలోనే.. టీడీపీ మహానాడు..

ఏర్పాట్లు షురూ..

కడప జిల్లా పబ్బాపురం వేదికగా

ఈనెల 27, 28, 29 తేదీల్లో మహానాడు

టీడీపీ మహానాడు ఏర్పాట్లను సమీక్షించిన నేతలు



అమరావతి మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

తెలుగుదేశం పార్టీ ప్రతి ఏడాది నిర్వహించే మహానాడు కార్యక్రమానికి ఈసారి ఏర్పాట్లు భారీగా సాగుతున్నాయి. కడప జిల్లా పబ్బాపురం వేదికగా ఈనెల 27, 28, 29 తేదీల్లో మహానాడు జరగనుంది. పార్టీ శ్రేణులకు ఇది పసుపు పండగగా పరిగణితమవుతోంది. కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. మే 7న సభా వేదికకు టీడీపీ అగ్రనాయకులు భూమిపూజ చేయనున్నారు.

- తరువాయి 2లో..

అభివృద్ధి దిశగా ఏపీ ప్రభుత్వం

## మరో కీలక ఒప్పందం

“క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా” అనే ప్రముఖ సంస్థతో కుదిరిన ఒప్పందం

అమరావతి మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేందుకు చురుగ్గా పనిచేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బహుళ రంగాల్లో పెట్టుబడులు తీసుకొచ్చే లక్ష్యంతో ఎన్నో చారిత్రాత్మక ఒప్పందాలు కుదుర్చుకుంటోంది. తాజాగా, “క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా” అనే ప్రముఖ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని ‘క్రియేటర్‌ల్యాండ్’ అనే ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని అమరావతిలో స్థాపించేందుకు చర్యలు ప్రారంభించింది. అని చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు.

**భారత్‌లోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా సిటీ**

ఇది ఇండియాలోనే తొలి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ కావడం విశేషం. ట్రాన్స్‌మీడియా



- తరువాయి 2లో..





## ప్రకృతి ప్రకోపం..

- గాలి, వానతో ఆగమాగం
- ఏపీలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, ఈదురుగాలులు
- పశ్చిమలో గాలివాన బీభత్సం..
- కూలిన భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు
- జలమైన జలమయమైన రహదారులు..
- నిలిచిన విద్యుత్ సరఫరా..
- తడిసిన రబీ ధాన్యం..
- మామిడికి అపార నష్టం

అమరావతి మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఆదివారం తెల్లవారు జామున ఒక్కసారిగా వాతావరణంలో మార్పు కనిపించింది. అన్ని ప్రాంతాలలో కారు మబ్బులు దట్టంగా కమ్ముకోవడంతోపాటు భారీ ఈదురు గాలులు ప్రారంభమయ్యాయి. మరోవైపు భారీ శబ్దాలతో ఉరుములు మెరుపులతో కూడిన పిడుగులు కూడా పలుచోట్ల పడ్డాయి. 8 గంటల ప్రాంతం నుండి భారీ వర్షం ఏకధాటిగా కురుస్తూ వచ్చింది. ఈదురు గాలులకు పలు ప్రాంతాలలో చెట్లు కొమ్ములు విరిగిపడడంతో పాటు, విద్యుత్ సరఫరా కు కూడా తీవ్ర అంతరాయం కలిగింది. మరి కొన్ని ప్రాంతాలలో ఇంటర్నెట్ సౌకర్యానికి అంతరాయం ఏర్పడింది.

ఏపీలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దీనికి తోడు భారీ ఈదురు గాలులు వీయడంతో పలు ప్రాంతాల్లో భారీ చెట్లు కుప్పకూలాయి. కోస్తా ఆంధ్రాలోని అల్లూరి, విశాఖ, ఉభయ గోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. గాలివానకు పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. బహిరంగ ప్రదేశాల్లో పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తు

- తరువాయి 2లో..

### ఏపీలో పలు జిల్లాలకు రెడ్,ఆరెంజ్ అలర్ట్

రెడ్ అలెర్ట్

రాగల 2-3 గంటల్లో ప్రకాశం,కృష్ణా,బాపట్ల, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు

**వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం**

గంటకు 60-85 కిమీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


**ఆరెంజ్ అలెర్ట్**

అల్లూరి,విజయనగరం,అనకాపల్లి, విశాఖ, కాకినాడ, కోనసీమ పరిసర జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు

**ఈదురుగాలులు వీచే అవకాశం**

హోర్డింగ్స్,చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న గోడలు,భవనాలు దగ్గర నిలబడరాదు





## వల్లభనేని వంశీకి అస్వస్థత

విజయవాడ మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

విజయవాడ జైలులో రిమాండ్‌లో ఉన్న వైసీపీ నేత వల్లభనేని వంశీ అస్వస్థతకు గురయ్యారు. శ్వాస సంబంధిత సమస్యలు, కాళ్ల వాపులతో బాధపడుతున్న వంశీకి శనివారం రాత్రి పరిస్థితి బాగోలేదని గుర్తించిన జైలు అధికారులు వెంటనే ఆయనను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులు 2డీ ఎకో, ఛాతీ ఎక్స్‌రే, ఈసీజీ వంటి కీలక పరీక్షలు నిర్వహించారు.

**బీపీలో హెచ్చుతగ్గులు**

వంశీకి ఇచ్చిన మందులు మార్చిన తరువాత బీపీలో హెచ్చుతగ్గులు వచ్చాయని వైద్యులు తెలిపారు. అదే సమయంలో కాళ్ల వాపులు కూడా కనిపించాయని



- తరువాయి 2లో..




## నాపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు..

భూమా అఖిలప్రియ

అఖిలప్రియపై వైసీపీ ఆరోపణలు: కఠినంగా స్పందించిన ఎమ్మెల్యే

అమరావతి మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తనపై వైసీపీ నేతలు చేస్తున్న తప్పుడు ఆరోపణలపై తీవ్రంగా మండిపడ్డారు. నిరాధార ఆరోపణలు చేస్తూ తన ప్రతిష్టను దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. శనివారం నంద్యాలలోని టీడీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ ఆరోపణలను ఖండిస్తూ కఠినంగా స్పందించారు. ఓ ప్రముఖ దినపత్రిక తనపై తప్పుడు కథనాలు ప్రచురించడం వల్ల ప్రజల్లో అపోహలు రేకెత్తించాయన్నారు. ముఖ్యంగా

- తరువాయి 2లో..

# భగీరథుని కఠోర శ్రమ, దీక్ష మరువలేనిది : మంత్రి సవిత

**విశాఖపట్నం, మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
భగీరథ మహర్షి మహాజ్ఞాని అని, పరోపకారానికి, దీక్షకు, సహనానికి ప్రతిరూపమని ఎంత కష్టాన్నైనా లెక్కచేయకుండా అనుకున్నది సాధించే వారని వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. భగీరథుని వారసులుగా సగరులు ఎంతో పట్టుదల, శ్రమ, నిజాయితీతో ఉంటారని కొనియాడారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం 71వ వార్డు, గాజువాక దుర్గానగర్ లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి భగీరథ జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భగీరథ మహర్షి జయంతి మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భగీరథ మహర్షి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా మంత్రి ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి భగీరథుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ%ొ% భగీరథుని ఆశయాలను కొనియాడారు. ఆయన చేసిన కఠోర శ్రమ, చూపిన దీక్ష ఎప్పటికీ మరువలేనిదన్నారు. భగీరథుని ఆశయాలను కొనసాగించాలని, ఆయన చూపిన సంకల్ప బలంతో బీసీ వర్గాల్లోని సామాన్యులు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి బీసీలను అన్ని రంగాల్లో ముందు నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల్లో





బీసీలు అధికంగా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. బీసీలు అభివృద్ధి చెందడానికి చదువు ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఉప్పర కులాన్ని సగరుగా మార్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ%ొ% ముఖ్యమంత్రి ఆదేశాలతో ఈ కార్యక్రమం ఇక్కడ జరగడం ఆనందంగా ఉందన్నారు. చరిత్రను తరతరాలకు అందించే ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ప్రజలందరూ స్వాగతిస్తున్నారని తెలిపారు. భగీరథుడు మానవాళికి చేసిన కృషిని అందరూ గుర్తుంచుకోవాలని, ఆయన వారసులుగా ఆ కృషిని ఎప్పటికీ మరవకూడదని సూచించారు. ఈ ప్రాంతంలో పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. బీసీ వెల్ఫేర్ సెక్రెటరీ ఎస్ సత్యనారాయణ మాట్లాడుతూ%ొ% భగీరథుని వారసులుగా ఒకప్పుడు ముందున్న సగరులు ప్రస్తుతం వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అక్షరాస్యత ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. ప్రభుత్వం బీసీలకు సుమారు 2000 కోట్ల రూపాయల రుణాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని, వెనుకబడిన తరగతుల కోసం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బీసీ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీసీల కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారి అభివృద్ధికి, ఉత్పాదకత పెంపునకు ఆదరణ 3 పేరుతో 18రకాల వృత్తుల వారికి పనిముట్లు అందించే కార్యక్రమాన్ని త్వరలో ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. అర్హులైన లబ్ధిదారులు బీసీ కార్పొరేషన్‌ను సంప్రదించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ%ొ% భగీరథుని కఠోర శ్రమ, కష్టపడే తత్వాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని వివరించారు. జిల్లాలో 60కోట్ల రూపాయల అంచనాలతో 2500 యూనిట్లు మంజూరు చేయనున్నారని, ఇప్పటికే 400 యూనిట్లు గుర్తించామని తెలిపారు. పేదలకు మెరుగైన జీవనం అందించేందుకు 'బంగారు కుటుంబం' వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. విశాఖపట్నంలో 73వేల బంగారు కుటుంబాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారిణి శ్రీదేవి, స్థానిక కార్పొరేటర్లు, వార్డు సభ్యులు, బీసీ సంఘం నాయకులు, ప్రజలు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ఇంకా అజ్ఞాతంలోనే తోపుదుర్తి బ్రదర్స్..

## పోలీసుల గాలింపు..!



**అమరావతి, మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
శ్రీ సత్యసాయి జిల్లాలోని రామగిరి మండలం పాపిరెడ్డి గ్రామ సమీపంలో హెలిప్యాడ్ దగ్గర జరిగిన ఘటనలో కీలక వైసీపీ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హెలిప్యాడ్ వద్ద పోలీసులపై దాడి ఘటనలో కీలకంగా వ్యవహరించిన చెన్నె కొత్తపల్లి, రామగిరి మండలాలకు చెందిన 11 మంది వైఎస్సాఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలను అరెస్ట్ చేశారు. హెలిప్యాడ్ దగ్గర పోలీసులపై దాడికి పాల్పడిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలో పాల్గొన్న మరికొంత మంది వైసీపీ నేతల కోసం పోలీసులు గాలిస్తున్నారు. అయితే, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఆయన సోదరుడు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారు. కాగా, తోపుదుర్తి బ్రదర్స్ హైదరాబాద్?లో ఉన్నట్లు సమాచారం వచ్చింది. దీంతో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోసం హైదరాబాద్?కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ బృందాలు వెళ్లనున్నారు. తోపుదుర్తి బ్రదర్స్ దొరికితే అరెస్ట్ చేసే అవకాశం ఉంది.




### ఒంగోలులో ఘోర రోడ్డు ప్రమాదంలో

## ఐదుగురు దుర్మరణం

**ఒంగోలు, మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
ఆదివారం తెల్లవారుజామున జాతీయ రహదారిపై (%చీఎ%5) ఒంగోలు బైపాస్ లో ముందు వెళ్తున్న ఓ లారీ టైర్ కి పంచర్ పడడంతో.. డ్రైవర్ లారీని రోడ్డుపైనే ఆపాడు. అయితే దాని వెనుకనే వస్తున్న కోడిగుడ్ల లోడు లారీ ఆగి ఉన్న లారీని ఢీకొట్టింది. ఈ ఘటనలో కోడిగుడ్ల లారీ లో ఉన్న ముగ్గురు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. ఆ లారీ వెనుకనే వచ్చి అక్కడ ఆగి ఉన్న ఇన్నోవా కారును దాని వెనక నుంచి వచ్చిన మరో లారీ ఢీ కొట్టింది. దీంతో ఇన్నోవా కారులో ఉన్న గుంటూరు పెదకాకానికి చెందిన పావని (35), కౌశిక్ (15)లు అక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు. జిల్లా ఎస్పీఆర్ దామోదర్, ఎస్పీ నాగేశ్వరావు ప్రమాద స్థలానికి చేరుకొని పరిశీలిస్తున్నారు. రెండు కిలోమీటర్ల మేర ఆగిపోయిన ట్రాఫిక్ ని క్లియర్ చేసేందుకు పోలీసులు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కాగా, మృతులలో నెల్లూరు నగరానికి చెందిన లారీ డ్రైవర్ రమణయ్య (60), నెల్లూరు జిల్లా గుడిపల్లిపాడుకు చెందిన ఆర్ బాబు (45), నాగేంద్ర (25), గుంటూరు జిల్లా పెదకాకాని మండలం చెందిన టీ పావని (35), చంద్ర కౌశిక్ (14) ఉన్నారు.

### విజయవాడలో ఈదురుగాలులతో

# భారీ వర్షం



**విజయవాడ మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

**నగరంలో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దీంతో జనజీవనం స్తంభించింది. పలుచోట్ల రహదారులపై నీరు నిలిచింది. వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. చాలా రోజులుగా వేసవి ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్న విజయవాడ వాసులకు ఈ వర్షం కొంత ఉపశమనం కలిగించింది.**



విజయవాడలోని మొగల్రాజపురం, పటమట ప్రాంతాల్లో భారీ వర్షంతో రహదారులు జలమయమయ్యాయి. చిట్టినగర్ పరిసర ప్రాంతాల్లో నీరు నిలిచింది. పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలోకి వర్షపు నీరు చేరింది. భారీవర్షాల వల్ల ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డును మూసివేశారు. శ్రీకనకదుర్గానగర్ గుండా భక్తులు రాకపోకలు కొనసాగించేలా ఏర్పాట్లు చేశారు.

పెనమలూరు, గన్నవరం నియోజకవర్గాల్లోనూ భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు కొన్ని చోట్ల చెట్లు రోడ్లపై పడ్డాయి. ఉయ్యూరు-కాటూరు రోడ్డుపై చెట్టు పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. కృష్ణా జిల్లాలో భారీ వర్షాలకు పంటలు దెబ్బతిన్నాయి. వరి, మొక్కజొన్న, అరటి పంటలకు తీవ్ర నష్టం జరిగింది.




డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

సోమవారం 05 మే 2025





## కాకినాడలో బీచ్ కబడ్డీ ఛాంపియన్ షిప్ పోటీలు


### హాజరైన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు

**కాకినాడ, మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కాకినాడ ఎన్టీఆర్ బీచ్ లో జరుగుతున్న 12వ అంతర జిల్లాల రాష్ట్ర బీచ్ కబడ్డీ ఛాంపియన్షిప్ కబడ్డీ ఆటల పోటీలు జరుగుతున్నాయి ఈ పోటీలను ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు తిలకించారు.








## శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే అయితాబత్తుల

**అమలాపురం, మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

దేవగుప్తం లోని పలు శుభాకార్యాలకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హాజరయ్యారు దేవగుప్తం గ్రామ కమిటీ చిట్టూరి శ్రీనివాస్ కుమార్తె నిశ్చితార్థ వేడుకలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు గారు అమూడా చైర్మన్ శ్రీ అల్లాడ స్వామి నాయుడు గారు రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు గారు మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వర రావు పాల్గొన్నారు. అలాగే దేవగుప్తం కుడుపూడి వారి ఓణీల వేడుకలో ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమూడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు పాల్గొన్నారు.





## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**టీ.నర్సాపురం, మే 4 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

బొర్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2001b2002 నాటి పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా అలనాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు నెమరు వేసుకున్నారు. నాటి ఉపాధ్యాయులకు చిరు సత్కారం నిర్వహించారు. చదువుకునే రోజుల జ్ఞాపకాలను రానున్న రోజుల్లో అందరం కలిసికట్టుగా పదిలం చేసుకోవడం కోసం కృషి చేద్దామని మననం చేసుకున్నారు. ఉల్లాసంగా ఉత్సాహంగా ఉదయం నుండి సాయంత్రం వరకు నాటి తరగతి గదుల సంభాషణలను, నేడు ఉన్న పరిస్థితులను ఒకరికి ఒకరు పరిచయం చేసుకున్నారు. అందరూ కలిసి గ్రూప్ ఫోటో తీయించుకున్నారు.

# భూ కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపించాలి

## నకిలీ డీ పట్టాలతో కోట్ల రూపాయలు దోపిడీ



**దేవీపట్నం, మే4 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

దేవీపట్నం మండలంలో చిన్న రమణయ్యపేట పంచాయితీలో దండంగి, కె.వీరవరం, చిన్న రమణయ్యపేట, డి.రావిలంక, పూడిపల్లి పంచాయతీలో గొందూరు, పరగసనపాడు, బోడుగూడెం గ్రామాలలో పోలవరం ప్రాజెక్టు ముంపులో ఉన్న భూములకు దొంగ డీ పట్టాలను సృష్టించి వందలాది కోట్ల రూపాయలను దళారులు కొంతమంది అధికారుల అండదండలతో కోట్లాది రూపాయలు దోచుకు తిన్నారు. ఈ అవినీతి 2020 నుండి 23వరకు గత వైసీపీ ప్రభుత్వంలో అడ్డు అదుపు లేకుండా అసలైన లబ్ధిదారులకు అందకుండా దోచుకుతిన్నారు. నిలదీసిన వారిపై అట్రాసిటీ కేసులు పెట్టి కోర్టులు చుట్టూ తిప్పుతూనే ఉన్నారు. ఈ విషయంపై మంగళగిరి తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ప్రజాదర్బారులో పార్టీ అధికారం వచ్చిన నాలుగు నెలలకు దరఖాస్తు చేసియున్నాము. దీనిపై పాడేరు జిల్లా కలెక్టర్ కి, ఎల్ఎంసి పోలవరం ప్రాజెక్టు ఆఫీసుకి దీనితోపాటు దేవీపట్నం తహాశీల్దార్ కార్యాలయం కూడా పిర్యాదు పెట్టియున్నారు. అయితే దీనిపై సమగ్ర విచారణ చేయకుండా ఫిర్యాదుదారులను పిలవకుండా ముడుపులు తీసుకుని తప్పుడు నివేదిక పంపి చేతులు దులుపుకుంటున్నారు. దేవీపట్నం మండలం దండంగి రెవెన్యూ విలేజ్ కు సంబంధించిన సర్వే నెంబరు 20లో సుమారు 82 ఎకరాల 37 సెంట్లు ప్రాజెక్ట్ ముంపులో లేని కొండను తప్పుడు జననిటీ సర్టిఫికెట్లు సమర్పించి ఎల్ఎంసి ఆఫీసులో రిటైర్మెంట్ అయిన రమణ అనే సూపర్డెంట్ దండంగి వస్తువ్యడు మాజీ ఆదర్శ రైతు దళారీగా వ్యహహరించి తప్పుడు డీ పట్టాలు సృష్టించి వందలాది కోట్ల రూపాయలను కాజేసాడు. గుబ్బలంపాలెం అవినీతి జరిగి సుమారు మూడు సంవత్సరాలు అయినా ఎంతవరకు చార్జ్ సీటు వేయలేదు.ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు తప్పుడు పట్టాలు అని రిపోర్టు వచ్చిన రంపచోడవరం పోలీసు వారు నత్తనడకన సాగించుచున్నారు. దీనిపై అధికారులందరూ సిబిఐడి ఎంక్వయిరీ వేయిస్తే ఆశ్చర్యపోయే నిజాలు బయటికి వస్తాయని గుబ్బలంపాలెం, దండంగి గంగంపాలెం, గిరిజన నిర్వాసితులు కోరుకుంటున్నారు.



## ప్రతిఒక్కరూ పుట్టినరోజున

# మొక్కలు నాటాలి



**టి. నరసాపురం, మే 4(తెలుగు రాష్ట్రం విలేకరి):**

ప్రతిఒక్కరూ పుట్టినరోజున మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని రాణా వెల్ఫేర్ అసోసియేషన్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు షేక్ జాకీర్ హుస్సేన్ అన్నారు. బండివారిగూడెం సచివాలయం ఆవరణలో కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గం రాణా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు బచ్చు చిన్న రామాంజనేయులు పుట్టినరోజు సందర్భంగా జాకీర్ హుస్సేన్ మామిడి మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో బాగంగా మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మొక్కలు నాటడం వల్ల పర్యావరణం రక్షించబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ పంచాయతీ కార్యదర్శి యశోద వెంకటేశ్వరరావు, సచివాలయ మహిళా పోలీసు సాయి ప్రసన్న, నరసింహారావు పాల్గొన్నారు.

## రామాలయ

# పునః నిర్మాణ భూమిపూజ



**పోలవరం, మే 4 (తెలుగు రాష్ట్రం విలేఖరి):**

బెస్తావీదిలో 125 సంవత్సరాల క్రితం నిర్మించిన శ్రీ జానకీ సమేత రామచంద్రస్వామి ఆలయ పునఃనిర్మాణ భూమి పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంతాల దంపతులు సామూహికంగా విఘ్నేశ్వర పూజలు భూమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ నిర్వహకులు పాయల శ్రీను, వెంకన్న, మాబు, కేతా దేవకి, ఇల్లా రంగా, ఇల్లా వెంకటేశ్వరరావు, అయ్యల రాంబాబు, విశ్రాంత ఉపాధ్యాయులు ఆనం దరావు, బ్యాటరీ పోశి, జనసేన నాయకులు గునపర్తి చిన్ని చెల్లింకుల రాఘవులు, తెలగంశెట్టి రవి దంపతులు, అర్చక బ్రాహ్మణులు ర్యాలి చంద్రశేఖర్ పాల్గొన్నారు. నూతనగూడెం శ్రీ దత్త వేంకటేశ్వరస్వామి ఆలయంలో కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఆలయ స్థాపకులు వేపకాయల వెంకన్నబాబు అర్చకులు శేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి.

# భారీ వర్షం

## తడిసిన వరి, మొక్కజొన్న ఆందోళనలో రైతులు

**పోలవరం, మే 4 (తెలుగు రాష్ట్రం విలేకరి):**

ఆదివారం ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. పోలవరం మండలంలో పోలవరంలో ప్రాజెక్టు రోడ్డు, పట్టిసీమ కొత్తపట్టిసీమ, గూటాల, పాతపోలవరం, బంగారమ్మపేట ప్రాంతాల్లో రోడ్లపై ఆరబెట్టిన వరి, మొక్కజొన్న పంటలు వర్షానికి తడిసిపోయాయి. కొంతమంది రైతులు కురిసిన వర్షానికి పంటలు తడవకుండా బరకాలు కప్పి కాపాడుకున్నారు. పోలవరం పంచాయతీలో మెయిన్ రోడ్డు, బిసి కాలనీ, బెస్తావీది, బాపూజీ కాలనీ, కొత పేట కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థలు అస్తవ్యస్తంగా మారి నీరు నివాసాల మధ్య నిలిచి ప్రజలు అవస్థలకు గురయ్యారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వెనుక ఉన్న చేపల అమ్మకాలు, మాంసం అమ్మకాల కబేళా షెడ్లు శిథిలమై రేకులు కన్నాలు పడి వర్షం కురుస్తుండడంతో వ్యా పారులు కొనుగోలుదారులు ఇబ్బందులకు గురయ్యారు. పంచాయతీ అధికారులు, పం చాయతీ పాలక వర్గం పన్నులు వసూళ్ళు చేసే శ్రద్దలో కాస్తయినా షెడ్డుల మరమ్మతులలో చూపిస్తే బావుంటుందని కోరుతున్నారు.





## ఏలూరు ఆర్.సి.యం పీఠం కౌన్సిల్ మెంబర్‌గా

# ఫాదర్ బొడ్డు జ్ఞాన ప్రకాష్ ఎన్నిక



**చింతలపూడి, మే 4 ( తెలుగు రాష్ట్రం విలేకరి):**

చింతలపూడి వికారియేట్, అంతోనీనగర్ విచారణకర్తలు రెవరెండ్ ఫాదర్ బొడ్డు జ్ఞానప్రకాష్ ను ఏలూరు కథోలిక పీఠం కౌన్సిల్ మెంబర్ గా ఎన్నుకోవడం అభినందనీయమని ఏలూరు సెంట్ జోసెఫ్ నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ పింగుల జాకబ్ అన్నారు. ఆదివారం అంతోనినగర్ ఆర్.సి.యం చర్చిలో జరిగిన ప్రార్థనల్లో ఫాదర్ జ్ఞాన ప్రకాష్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏలూరు పీఠం కౌన్సిల్ మెంబర్ ఫాదర్ బొడ్డు జ్ఞాన ప్రకాష్ మాట్లాడుతూ కౌన్సిల్ మెంబర్ గా నన్ను ఎన్నుకున్నందుకు ఏలూరు పితాధిపతులు పొలిమేర జయరావు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆంథోని స్కూల్ సిస్టర్స్, బెతని కాంగ్రిగేషన్ సిస్టర్స్, గ్రామ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
అమలాపురం
మే 05,
సోమవారం 2025


## శ్రీ మల్ల రాముసాయుడుకి శ్రీలంకలో
# గ్లోబల్ ఎడ్యుకేషన్ అవార్డు




**విశాఖపట్నం, మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విశేష గౌరవానికి పాత్రులైన మల్ల రాముసాయుడు, School of Wonder Kids డైరెక్టర్, ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డు 2025 ని పొందారు. ఈ అవార్డు Anyelp Groups ద్వారా నిర్వహించబడింది, ఇది ప్రపంచ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న నాయకులు మరియు సంస్థలకు అందించబడుతుంది. ఈ పురస్కార ప్రదానోత్సవం నిన్న (03-05-2025) కొలంబో, శ్రీలంక లో జరిగింది. ఇది పాఠశాల విద్యను నవీనంగా తీర్చిదిద్దే ఆయన ప్రయత్నాలను గుర్తించి గౌరవించింది. ఈ కార్యక్రమంలో ఎనిమిది ఆసియన్ దేశాల నుండి వచ్చిన ప్రముఖ విద్యావేత్తలు పాల్గొన్నారు. మొత్తం 35 అవార్డులు విద్య రంగంలోని వివిధ విభాగాల్లో అందించబడ్డాయి. ఈ వేడుకకు ప్రముఖ తెలుగు నటుడు అలీ మరియు ఓ గౌరవనీయ బౌద్ధ సన్యాసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు, దీని వల్ల ఈ కార్యక్రమానికి సాంస్కృతిక, ఆధ్యాత్మిక పరంగా విశిష్టత చేకూరింది. ఈ అంతర్జాతీయ గౌరవం శ్రీ నాయుడు గారి విద్యా రంగంలో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు మరియు భవిష్యత్ దృష్టికోణాన్ని ప్రోత్సహించే కృషిని గుర్తించింది. School of Wonder Kids "భవిష్యత్ నాయకుల కోసం అత్యంత నవీన పాఠశాల" విభాగంలో ఎంపికైనది, ఇది వారి ఆధునిక బోధనా పద్ధతులు మరియు పిల్లల కేంద్రిత విద్యా వాతావరణానికి నిదర్శనం. "ఈ గౌరవం నాకు మాత్రమే కాదు ౧ ఇది మనందరి గౌరవం. నిత్యం మాకు ప్రేరణ కలిగించే పిల్లలు, మనపై నమ్మకంతో నిలిచే తల్లిదండ్రులు, అంకితభావంతో పనిచేసే గురువులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను," అని శ్రీ మల్ల రాముసాయుడు గారు చెప్పారు. అలాగే, APPUSMA, TRSMA, మరియు NISAలకు దేశవ్యాప్తంగా ఈ పాఠశాల కాన్సెప్ట్ విస్తరించడంలో చూపిన మద్దతుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్..
# 70 శాతం మంది బాధితులు టీడీపీ వాళ్లే

## కూటమి ప్రభుత్వంపై మండిపడిన మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్..
## ఎంపీ వేమిరెడ్డి ఆధ్వర్యంలో అక్రమ మైనింగ్ కొనసాగుతుందని ఆరోపణలు..

**అమరావతి, మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

**అక్రమ మైనింగ్ పై మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ హయంలో ఎన్నో గనులపై జరిమానాలు విధించారని తెలిపారు. ఇక, శోభారాణి మైన్ కు రూ. 32 కోట్ల మేర ఫైన్ విధించారు.. మైన్స్ శాఖ అధికారి నాయక్.. విచారణ చేసి ఆ గనిలో 35 వేల టన్నుల తెల్లరాయి ఉందని నివేదికలో తెలిపారు.. 7 నెలల తర్వాత లక్ష 25 వేల టన్నుల తెల్లరాయి ఉందని నివేదికలో రాశారు.. వీటిని తీసుకు వెళ్లేందుకు అనుమతులు ఇవ్వాలని కోరారు.. ఈ తెల్లరాయిని తీసుకెళ్లడానికి పర్మిషన్ ఇవ్వకపోయినా.. ఇచ్చినట్లు ఎమ్మార్వో చెబుతున్నారు.. గని కాల పరిమితి ముగిసిన తర్వాత అవి ప్రభుత్వ అధీనంలోకి వస్తాయి.. కానీ, ఇలాంటి గనులన్నింటినీ స్వాధీనం చేసుకుని అక్రమ మైనింగ్ చేస్తున్నారని మాజీ మంత్రి అనిల్ ఆరోపించారు.**




ఇక, ప్రభుత్వ భూమిలో అక్రమ మైనింగ్ చేస్తుంటే కేసులు కట్టడం లేదు అని అనిల్ కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రెండు రోజుల క్రితం కూడా టిప్పర్లతో తెల్లరాయిని తీసుకు వెళుతున్నారు.. కూటమి సర్కార్ ప్రకటించిన కొత్త విధానం ప్రకారం గనుల వద్ద ఉన్న తెల్లరాయి నిల్వలను వేలం వేస్తామన్నారు.. ప్రభుత్వం వేలం వేస్తే రూ.500 కోట్ల దాకా ఆదాయం వస్తుంది.. కొన్ని గనులను అమర్ నాథ్ రెడ్డి నిర్వహిస్తున్నారు.. వీటిని పరిశీలించేందుకు ఎవరినీ అనుమతించడం లేదు.. గనుల వద్ద గూండాలను పెట్టారని ఆరోపించారు. అక్రమ మైనింగ్ లో భాగంగా పెద్ద ఎత్తున బ్లాస్టింగ్ చేస్తున్నారు.. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.. వీటన్నిటికీ ఎంపీ వేమిరెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వేమిరెడ్డి తన అనుచరులను మాట్లాడించకుండా తానే సమాధానం చెప్పాలి.. ఎవరు తెల్ల రాయి తీసినా తనకే అమ్మాలని వేమిరెడ్డి భయపెడుతున్నారని మాజీ మంత్రి అనిల్ చెప్పుకొచ్చారు.

కాగా, అక్రమ మైనింగ్ ను స్వయంగా వెళ్లి పరిశీలిస్తాను అని వైసీపీ నేత అనిల్ కుమార్ తెలిపారు. గన్నులన్నింటినీ ప్రారంభించక పోతే యజమానుల తరఫున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. గనుల్లో అక్రమాలు చేస్తున్న ఎంపీ వేమిరెడ్డిపై ఎందుకు కేసు పెట్టకూడదని ప్రశ్నిస్తున్నాను.. తన కంపెనీ కాకపోతే ఆయన ఎందుకు ఆన్సర్ ఇవ్వడం లేదు.. రూ.15 వందల కోట్ల మేర దోపిడీకి పాల్పడ్డారు.. గతంలోనే చెప్పా.. పే బ్యాక్స్ అందరికీ ఉంటాయని.. క్వార్ట్జ్ డంప్ ను వేలం వేయాలని డిమాండ్ చేస్తున్నా.. ఇలాగే అక్రమంగా మైనింగ్ కొనసాగిస్తే అందరికీ అవకాశం కల్పించాలి.. బడా బాబులకు మాత్రమే అవకాశం ఇవ్వడం మంచిది కాదు.. చేస్తే అందరికీ చేయాలి.. లేకుంటే ఆందోళన చేస్తానన్నారు. గనుల్లో 70 శాతం మంది బాధితులు టీడీపీ వాళ్లే ఉన్నారని అనిల్ కుమార్ యాదవ్ వెల్లడించారు.

# స్నేహితుని జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు...




**గాజువాక మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జీవీఎంసీ 63వ వార్డు కాకరలోవకు చెందిన పాడ శ్రీకాంత్ ఇటీవల మృతిచెందాడు. శ్రీకాంత్ జ్ఞాపకార్థం అతని స్నేహితులు (జేసీసీ మోర్డన్ గైస్), కుటుంబ సభ్యులు కలసి ఆదివారం కాకరలోవలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఒకే గుత్తికి 25 మామిడి కాయలు!
## శ్రీకాకుళంలో అరుదైన చెట్టు

**శ్రీకాకుళం, మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



శ్రీకాకుళంలో విశాఖ 'ఏ' కాలనీకి చెందిన నిమ్మర్తి కమల ఇంటి ఆవరణలోని మామిడి చెట్టుకు.. ఒకే గుత్తికి 25 కాయలు కాశాయి. అది కూడా చెట్టు మొదలుకే ఆ గుత్తి కాయడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఆరు నెలల కిందట చెట్టు కొమ్మను కొట్టేయగా.. మిగిలిన మొదలుకు ఆకులు, కొమ్మలు లేకున్నా గుత్తులుగా పూత పూసింది. దాన్ని జాగ్రత్తగా సంరక్షించడంతో ఇప్పుడు కాయలు కాశాయని కమల చెప్పారు. దీని గురించి జిల్లా ఉద్యానశాఖ అధికారి రత్నాల వరప్రసాద్ ఆసక్తికర విషయాలు తెలిపారు. కాండానికి పూత రావడాన్ని కాలీఫ్లోరియస్ నేచర్ అంటారని తెలిపారు. సాధారణంగా పనస, కోకో చెట్లు ఇలా కాస్తాయని.. మామిడిలో ఇది అరుదు అని తెలిపారు.

## హెలికాప్టర్‌పైకి వైకాపా కార్యకర్తలు దూసుకెళ్లిన కేసు..
# పోలీసుల అదుపులో ఏడుగురు




**అనంతపురం మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

గత నెలలో శ్రీ సత్యసాయి జిల్లా జిల్లా రామగిరి మండలం కుంటిమద్దిలో మాజీ సీఎం వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా హెలికాప్టర్‌పైకి వైకాపా కార్యకర్తలు దూసుకెళ్లిన కేసులో పురోగతి లభించింది. ఏడుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీసీ కెమెరాల ఫుటేజీ పరిశీలించి వారిని గుర్తించారు. మరికొంత మంది నిందితుల గాలింపు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ టీమ్స్ బెంగళూరు, విజయవాడ, హైదరాబాద్‌కు వెళ్లాయి. ఏప్రిల్ 8న కుంటిమద్దిలో హెలికాప్టర్‌పైకి వైకాపా కార్యకర్తలు దూసుకెళ్లారు. కార్యకర్తలను నియంత్రించేందుకు యత్నించిన పోలీసులను వైకాపా నేత, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాశ్‌రెడ్డి దుర్భాషలాడారు. ఈ కేసులో ఇప్పటివరకు 15 మంది నిందితులను పోలీసులు గుర్తించారు.

# మాచర్లలో పోలీసుల కార్డెన్ సెర్చ్..
# భారీగా మారణాయుధాలు లభ్యం!



**అమరావతి మే 04 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో పోలీసుల కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ తనిఖీల్లో భారీగా మారణాయుధాలు లభ్యం అయ్యాయి. వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో వారం రోజుల క్రితం ఒకే సామాజిక వర్గానికి చెందిన టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య వివాదం చెలరేగింది. తాత్కాలికంగా వివాదం సద్దుమణిగినా రెండు వర్గాలు దాడులకు రెడీ అయ్యాయి. ఈ దాడికి సంబంధించిన సమాచారం ముందుగానే తెలుసుకున్న పోలీసులు గ్రామంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.

అయితే, ఈ కర్డెన్ సెర్చ్ లో కత్తులు, గొడ్డళ్లు, బరిసెలు, ఇనుపరాడ్లను గుర్తించిన పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు.

అలాగే, దాడులు చేసేందుకు గోతాలలో నిల్వచేసిన రాళ్లు, కారం కలిపిన వాటర్ బాటిల్స్ కూడా హస్తగతం చేసుకున్నారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేశామని గురజాల డీఎస్పీ హనుమంతరావు వెల్లడించారు.

## ● ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడి..
# దిల్లీ- టెల్ అవీవ్ విమానం అబుదాబీకి మళ్లింపు

ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్ శివారులోని బెన్ గురియన్ విమానాశ్రయం సమీపంలో క్షిపణి దాడితో ఎయిరిండియా అధికారులు అప్రమత్తమయ్యారు. దిల్లీ నుంచి టెల్ అవీవ్‌కు వెళ్తున్న ఎయిరిండియా విమానాన్ని అధికారులు అబుదాబీకి మళ్లించినట్లు సమాచారం. ఎయిర్ ఇండియా బోయింగ్ 787 విమానం AI139 టెల్ అవీవ్‌లో ల్యాండ్ కావడానికి దాదాపు గంట ముందు ఈ దాడి జరగడంతో దారి మళ్లించినట్లు తెలుస్తోంది. విమానం తిరిగి దిల్లీకి వచ్చేస్తుందని సదరు వర్గాలు పేర్కొన్నాయి. ఫ్లైట్ ట్రాకింగ్ వెబ్‌సైట్ Flightradar24.com ప్రకారం.. విమానాన్ని అబుదాబీకి మళ్లించాలని నిర్ణయం తీసుకున్న సమయానికి ఈ విమానం జోర్డాన్ గగనతలంలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో టెల్ అవీవ్ నుంచి దిల్లీకి ఆదివారం రావాల్సిన ఎయిరిండియా విమానం రద్దయింది.




### టెల్ అవీవ్‌కు ఎయిరిండియా విమాన సర్వీసులు రద్దు

టెల్ అవీవ్‌లో తాజా పరిణామాల నేపథ్యంలో మే 6 వరకు విమాన సర్వీసులు రద్దు చేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. వినియోగదారులు, సిబ్బంది భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ ఉద్యోగులు కష్టమర్లకు సహాయం చేస్తూ ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో వారికి సహాయం చేస్తున్నట్లు పేర్కొంది. మే 4 నుంచి 6 మధ్య ప్రయాణాలకు టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని రిఫండ్ చేస్తామని 'ఎక్స్'లో పేర్కొంది. ఇతర సమాచారం కోసం 011-69329333, 011-69329999 నంబర్లు లేదా తమ అధికారిక వెబ్‌సైట్ airindia.comను సంప్రదించవచ్చని సూచించింది.

### అంతకు ఏడురెట్లు బలంగా దెబ్బకొడతాం: ఇజ్రాయెల్ రక్షణ మంత్రి

యెమెన్ నుంచి హూతీ తిరుగుబాటుదారులు ప్రయోగించిన క్షిపణి ఆదివారం ఉదయం బెన్ గురియన్ విమానాశ్రయం ప్రధాన టెర్మినల్ సమీపంలో కూలినట్లు ఇజ్రాయెల్ అధికారులు వెల్లడించారు. ఈ క్షిపణి దాడి సమీపంలో టెల్ అవీవ్ శివారులో ఉన్న విమానాశ్రయం సమీపంలో దట్టమైన పొగలు అలముకున్నట్లు ఉన్న వీడియో ఫుటేజీలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్షిపణి దాడి నేపథ్యంలో టెల్ అవీవ్‌లోని విమానాశ్రయానికి విమాన రాకపోకలు నిలిపివేశారు. ఈ క్షిపణి దాడిలో ఆరుగురికి గాయాలైనట్లు సమాచారం. ఈ ఘటనపై ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ మాట్లాడుతూ.. తమపై దాడిచేసిన వారికి.. అంతకు ఏడు రెట్లు బలంగా దెబ్బతీస్తామని హెచ్చరించారు.

# మరోసారి అణుబూచిని చూపించిన పాక్..!



**తమ బెదిరింపులను ఏమాత్రం పట్టించుకోకుండా.. భారత్ తన 'ప్రతిస్పందన' ఏర్పాట్లలో మునిగిపోవడం.. పాక్‌ను మరింత ఆందోళనకు గురిచేస్తోంది. దీంతో కవ్వింపు చర్యలను ఆపడం లేదు. తాజాగా రష్యాలోని పాక్ దౌత్యవేత్త మహమ్మద్ ఖలీద్ జమాలీ మరోసారి అణు బూచిని భారత్‌కు చూపించి బెదిరించే యత్నం చేశారు. ఒక వేళ న్యూఢిల్లీ తమపై దాడి చేస్తే.. అణ్వాయుధాలు సహా పూర్తి శక్తిని వినియోగిస్తామని పేర్కొన్నారు. రష్యా ఛానల్ ఆర్‌టీకి ఇంటర్వ్యూ ఇస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.**

"భారత్‌కు చెందిన బాధ్యతారాహిత్య మీడియా నుంచి వస్తున్న ప్రకటనలు మమ్మల్ని తప్పనిసరిగా స్పందించేలా చేస్తున్నాయి. ఇటీవల లీకైనట్లు చెబుతున్న పత్రాల్లో భారత్ కొన్ని చోట్ల కచ్చితంగా దాడులు చేయబోతున్నట్లు తెలిసింది. ఆ దేశంతో యుద్ధం విషయానికి వస్తే.. మేం అంకెల బలం మాయలో పడం. ప్రజల మద్దతుతో మా సంప్రదాయ, అణు బలంతో పూర్తిస్థాయిలో స్పందిస్తాం" అని జమాలీ పేర్కొన్నారు.

పాక్ ప్రేరిత ఉగ్రవాదులు పహల్గాంలోని బైసరన్ లోయలో దాడి చేసి 26 మంది అమాయకుల ప్రాణాలు తీయడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ టెర్రరిస్టులు పాక్ జాతీయులని తేలింది. వారిలో ఒకరు ఆ దేశ మాజీ పారా కమాండోగా గుర్తించారు. ఇక ఈ ఉగ్రదాడిపై న్యూఢిల్లీ తీవ్ర స్థాయిలో ప్రతిస్పందిస్తుందని పాకిస్థాన్ భయపడుతోంది. ఇప్పటికే సింధుజలాల ఒప్పందాన్ని నిలిపివేసి ఇస్లామాబాద్‌కు భారత్ కోలుకోలేని షాక్ ఇచ్చింది. ఉగ్రవాదులు, ఆ మూకలకు మద్దతు ఇచ్చే వారిపై చర్యలు తీసుకొనే విషయంలో భద్రతా దళాలకు ప్రధాని మోదీ పూర్తి స్వేచ్ఛను ఇచ్చారు. ఎక్కడ, ఎప్పుడు ఎలా దెబ్బకొట్టాలో వారే నిర్ణయిస్తారన్నారు.

ఈ నేపథ్యంలో సైనిక చర్య కూడా ఉంటుందన్న ఆందోళనతో యుద్ధం వస్తే తాము అణ్వాయుధాలు వాడతామంటూ పాక్ ప్రకటనలు గుప్పిస్తోంది. గత వారం ఆ దేశ రైల్వేశాఖ మంత్రి హనీఫ్ అబ్బాసీ మాట్లాడుతూ తమ వద్ద ఉన్న ఘజన్నవీ, ఘోరీ, షహీన్ క్షిపణులు, 130 అణ్వాయుధాలు భారత్ కోసమే ఉంచినట్లు ప్రకటించారు.

# పోప్ వేషంలో ట్రంప్



వాషింగ్టన్: అవకాశం వస్తే తానే పోప్ అవుతానని, అదే తన మొదటి ఎంపిక అని ఇటీవల సరదాగా చెప్పిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం తన సరదాను కృత్రిమ మేధ సాయంతో మరో విధంగా తీర్చుకున్నారు. పోప్ వేషధారణలో ఉన్న తన చిత్రాన్ని సోషల్ మీడియాతో పంచుకున్నారు. కృత్రిమ మేధ సాయంతో తయారైన ఈ చిత్రం వైరల్‌గా మారి విమర్శలనూ, ప్రశంసలనూ మూటగట్టుకుందని న్యూస్‌వీక్ పత్రిక తెలియజేసిది. అమెరికా అధ్యక్షునిగా ఉన్న ఒక వ్యక్తి పోప్ వేషధారణలో కనిపించడం ఆనంద దాయకంగానూ, గౌరవప్రదంగానూ లేదని పలువురు సోషల్ మీడియా యూజర్లు వ్యాఖ్యానించారు. పోప్ మరణించిన కొన్నాళ్లకే ఇలాంటి వేళాకోళమాడతారా అంటూ వారు తప్పుపట్టారు. బైబిల్ ప్రవచించిన పది నైతిక విలువలను పాతరేసిన ట్రంప్ ఇప్పుడు పోప్ వేషంలో కనిపించడం విడ్డూరంగా ఉందని డెమోక్రటిక్ పార్టీ తరఫున అమెరికా చట్టసభకు పోటీ చేసి ఓడిపోయిన మెలానీ డి అర్రిగో అన్నారు.

# సింగపూర్‌లో తిరుగులేని పీఏపీ

## మరోసారి ప్రధానిగా వాంగ్



సింగపూర్:

**సిటీ స్టేట్‌గా (నగర దేశం) పిలిచే సింగపూర్‌లో అధికార పీపుల్స్ యాక్షన్ పార్టీ (పీఏపీ) మరోసారి తిరుగులేని విజయం సాధించింది. శనివారం ఆ దేశంలో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ప్రధాని లారెన్స్ వాంగ్ నేతృత్వంలో భారీ గెలుపును సొంతం చేసుకుంది. దీంతో ప్రధానిగా మరోసారి ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. సింగపూర్ పార్లమెంటు ఎన్నికల పోలింగ్ శనివారం ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకూ జరిగింది.**

దాదాపు 26 లక్షల మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ దేశంలో ఓటేయడం తప్పనిసరి. అనంతరం శనివారం రాత్రి జరిగిన కౌంటింగ్‌లో పీఏపీ ఘన విజయం సాధించింది. పార్లమెంటులో మొత్తం 98 సీట్లుండగా 5 చోట్ల ఇప్పటికే పీఏపీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఎన్నికలు జరిగిన 93 సీట్లలో 82 చోట్ల ఆ పార్టీ విజయం సాధించి మొత్తం 87 సీట్లను సొంతం చేసుకుంది. ప్రతిపక్ష వర్కర్స్ పార్టీ 10 సీట్లలో గెలిచింది. 66 ఏళ్లుగా సింగపూర్‌లో పీఏపీనే అధికారంలో కొనసాగుతోంది.

### ఆధిపత్యం చాటుకున్న వాంగ్

గత ఏడాది సింగపూర్ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన లారెన్స్ వాంగ్ (52) తన నేతృత్వంలో జరిగిన తొలి ఎన్నికల్లో పట్టును నిరూపించుకున్నారు. అమెరికాలో శిక్షణ పొందిన ఈ ఆర్థికవేత్త.. దేశ ఆర్థిక మంత్రిగానూ సేవలందిస్తున్నారు.

# యుద్ధం మొదలైతే.. పాక్ శతఘ్ని గుండ్లు నాలుగు రోజుల్లో ఖాళీ..!

**భారత్‌తో యుద్ధం మొదలైతే పాకిస్థాన్ వద్ద శతఘ్ని గుండ్లు కేవలం నాలుగు రోజుల్లో ఖాళీ అయిపోతాయని ఓ ఆంగ్ల వార్త సంస్థ కథనంలో పేర్కొంది. ఆ దేశం వద్ద ప్రస్తుతం అతి తక్కువ స్థాయిలో వీటి నిల్వలు ఉన్నట్లు పేర్కొంది. మరోవైపు సైనిక ఘర్షణల కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఈ గుండ్లకు డిమాండ్ పెరగడంతో.. పాక్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలు వీటిని ఉత్పత్తి చేయడానికి నానా అవస్థలు పడుతున్నాయి. ఇటీవల కాలంలో పాక్ యుద్ధ రిజర్వులు చాలా వరకు ఉక్రెయిన్‌కు విక్రయించడంతో.. దాయాది వద్ద నిల్వలు పడిపోయాయి. ప్రస్తుతం ఉన్నవి కేవలం 96 గంటలకు సరిపోతాయని ఓ నివేదిక వెల్లడించినట్లు తెలుస్తోంది.**



ప్రస్తుతం భారత్‌పై పాక్ అనుసరిస్తున్న మోహరింపుల వ్యూహం విజయవంతం కావాలంటే శతఘ్నుల పాత్ర చాలా కీలకం. ముఖ్యంగా ఎం109 హొవిట్జర్లకు 155 ఎంఎం గుండ్లు, బీఎం 21 సిస్టమ్స్‌కు 122 ఎంఎం రాకెట్లు ఆ దేశ సైన్యం రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేస్తాయి. వీటిల్లో 155 ఎంఎం గుండ్లను ఉక్రెయిన్‌కు ఎగుమతి చేసింది. భారత్ ఎదురుదాడి వ్యూహాన్ని అమలు చేస్తే మాత్రం పాక్ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా శతఘ్నులు, సెల్ఫ్‌ప్రొపెల్డ్ గన్స్, ఎంజీఎస్ వ్యవస్థల పనితీరు గణనీయంగా పడిపోనుంది.

మరోవైపు పాక్ సైనిక నాయకత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. మే2న జరిగిన ఆ దేశ కోర్ కమాండర్ల సమావేశంలో కూడా ఈ అంశం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇక గతంలో పాక్ మాజీ ఆర్మీచీఫ్ ఖమర్ జావెద్ భజ్వా కూడా ఆర్థిక బలహీనత ప్రభావం సైనిక దళాల మందుగుండుపై పడుతున్నట్లు పేర్కొన్నారు. పాక్ తన మందుగుండు నిల్వల కేంద్రాన్ని అత్యవసర స్థితిలో వేగంగా వాడుకునేందుకు భారత్ సరిహద్దుల్లోనే ఏర్పాటు చేసింది.

### భారత్‌లో 12 ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల్లో జోరుగా ఉత్పత్తి..

మరోవైపు భారత్‌కు చెందిన మ్యూనిషన్స్ ఇండియా లిమిటెడ్ తన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల్లో ఉత్పత్తిని భారీగా పెంచుతోంది. ఇప్పటికే ఉద్యోగులకు ఇచ్చిన సెలవులను అర్ధంతరంగా రద్దు చేసినట్లు ఓ ఆంగ్లపత్రిక కథనంలో పేర్కొంది. ఉద్యోగులు వెంటనే విధుల్లో చేరాలని కోరినట్లు తెలుస్తోంది. వచ్చే రెండు నెలల వరకు రెండ్రోజుల ముందు సమాచారం లేకుండా ఎటువంటి సెలవులు ఉండవని పేర్కొంది. కాకపోతే దీనిపై అధికారికంగా ఎటువంటి సమాచారం బయటకు వెలువడలేదు.

# భారత వాయుసేనతో ఘర్షణ జరగొచ్చు

## పాక్ రక్షణ మంత్రి కొత్త పాట

**36 గంటల్లో మా పై భారత్ దాడి చేయడం ఖాయం అంటూ గగ్గోలు పెట్టిన పాక్ రక్షణ మంత్రి ఖవాజ ఆసీఫ్ ఇప్పుడు కొత్త పల్లవి అందుకొన్నారు. ఆయన 36 గంటలు అని చెప్పి నాలుగు రోజులు దాటినా.. భారత్ నుంచి ఎటువంటి ప్రతిదాడి లేకపోవడంతో కొత్త కోణం తెరపైకి తెచ్చారు. భారత్ వాయుసేనతో ఘర్షణ జరిగే అవకాశాలు చాలా ఎక్కువగా ఉన్నాయని అంచనావేశారు. ఆయన పాక్‌కు చెందిన ఏఆర్‌వై న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే తమ గగనతలంలోకి వచ్చేందుకు ప్రయత్నించిన రఫేల్ యుద్ధ విమానాలను అడ్డుకొన్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.**


ఇక ఇదే మంత్రి మరో ఛానెల్‌లో మాట్లాడుతూ.. సింధు నదిపై భారత్ నిర్మించే కట్టడాన్ని అయినా దాడి చేసి కూల్చేస్తామని పేర్కొన్నారు. అసలు భారత్ దీనిపై



నిర్మాణాలకు యత్నించడమే దౌర్జన్యంగా భావిస్తామన్నారు. జియో న్యూస్‌లో మాట్లాడుతూ.. 'దౌర్జన్యం అంటే కేవలం తూటాలు కాల్చడమే కాదు.. అది చాలా రూపాల్లో ఉంటుంది. నీటి ఆపటం, మళ్లించడం వంటి కూడా అదే. ఇదే జరిగితే పాక్‌లో ఆకలి చావులను చూస్తాము. వారు ఏదైనా నిర్మాణానికి యత్నిస్తే.. పాక్ దానిని కూల్చేస్తుంది' అంటూ బెదిరింపులకు దిగారు. కాలం గడిచేకొద్దీ భారత్‌తో ఘర్షణలు పెరుగుతాయేకానీ, తగ్గవని ఆయన అభిప్రాయపడ్డారు. పరిస్థితిని సర్దుబాటు చేసేందుకు చాలా దేశాలు యత్నిస్తున్నాయన్నారు.

గత నెల చివర్లో ఆసీఫ్ ఓ ప్రకటన చేశారు. భారత్ 24-36 గంటల్లో తమపై సైనిక చర్య చేపడుతుందని సంచలన ప్రకటన చేశారు. భారత్‌లో సీసీఎస్ సమావేశం ముగిసి.. ఉగ్రవాదులపై చర్యకు మిలటరీకి అధికారాలు ఇచ్చిన వేళ.. ఈ ప్రకటన వెలువడటం సంచలనం సృష్టించింది. కానీ, అటువంటిది ఏమీ చోటు చేసుకోలేదు.

# ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ఉపయోగించే పరిస్థితి రాదు : పుతిన్



**ఉక్రెయిన్‌పై అణ్వాయుధాలను ఉపయోగించే అవసరం తలెత్తదని రష్యా అధ్యక్షుడు పుతిన్ వెల్లడించారు. ఆ పరిస్థితి ఏర్పడదని తాను ఆశిస్తున్నట్లు స్పష్టం చేశారు. రష్యా అధికారిక టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఉక్రెయిన్ వివాదానికి తార్కిక ముగింపు తీసుకురావడానికి రష్యా వద్ద బలం ఉందని ఆయన పేర్కొన్నారు.**

రష్యన్ భూభాగంపై ఉక్రెయిన్ దాడుల గురించి అడిగిన ప్రశ్నకు పుతిన్ సమాధానమిస్తూ "ఆ దేశంపై అణ్వాయుధాలను ఉపయోగించాల్సిన అవసరం రష్యాకు లేదు. 2022లో ప్రారంభించిన యుద్ధాన్ని రష్యా కోరుకునే విధంగా ముగించడానికి మా వద్ద తగిన బలం, వనరులు ఉన్నాయి" అని చెప్పారు. 2024 నవంబర్‌లో రష్యా అణు సిద్ధాంతం పునరుద్ధరణ పత్రాలపై పుతిన్ సంతకం చేశారు. ప్రపంచంలోని అతిపెద్ద అణు ఆయుధాగారాన్ని ఉపయోగించుకోవడానికి వీలు కల్పించే పరిస్థితులను ఆయన వివరించారు. అయితే.. ఉక్రెయిన్‌పై ఆ అవసరం రాదని తాజాగా స్పష్టం చేశారు.

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కృషి చేస్తున్న విషయం తెలిసిందే. వివాదాన్ని దౌత్య మార్గాల్లో ముగించాలని ట్రంప్ చెప్పగా.. శాంతి పరిష్కారం కోసం చర్చలు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు పుతిన్ ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు రష్యా నిర్వహిస్తున్న 'విక్టరీ డే' కవాతుకు హాజరయ్యే విదేశీ ప్రముఖుల ప్రాణాలకు తాను హామీ ఇవ్వలేనంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ హెచ్చరిక జారీ చేశారు. 'విక్టరీ డే' 80వ వార్షికోత్సవాలను ఈ నెల 9న భారీగా నిర్వహించడానికి మాస్కో సన్నాహాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో మూడు రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఉక్రెయిన్ ముందు మాస్కో ఉంచింది. దీన్ని జెలెన్‌స్కీ శనివారం తిరస్కరించారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
మే 05,
సోమవారం 2025


# అప్పుడు విలన్.. ఇప్పుడు హీరో..

## మళ్లీ ఆర్సీబీని గెలిపించిన యశ్ దయాళ్!

**అది 2023 ఐపీఎల్ సీజన్.. ప్రత్యర్థి విజయానికి ఆఖరి ఓవర్‌లో 29 పరుగులు అవసరం. బంతిని అందుకొన్న యశ్ దయాళ్ ఫస్ట్ సింగిల్ ఇచ్చాడు. ఇక ఐదు బంతుల్లో 28 పరుగులు చేస్తేనే కోల్‌కతా నైట్‌రైడర్స్ గెలుస్తుంది. యశ్ అప్పుడు గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. వరుసగా ఐదు బంతులను కేకేఆర్ బ్యాటర్ రింకు సింగ్ సిక్స్‌లుగా మలిచి తన జట్టును గెలిపించాడు. దీంతో యశ్ ఒక్కసారిగా విలన్‌గా మారిపోయాడు. పాపం నిద్రలేని రాత్రులు గడిపాడని స్వయంగా అతడి తల్లి ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం.**



### విజయం నం.8

ఇప్పుడు 2025 ఎడిషన్.. చివరి ఓవర్‌లో సీఎస్కే విజయానికి కేవలం 15 పరుగులే అవసరం. టీ20ల్లో.. అదీ ఐపీఎల్‌లో పెద్ద కష్టమేం కాదు. క్రీజ్‌లో రవీంద్ర జడేజా, ఫినిషర్ ఎంఎస్ ధోనీ. యశ్ దయాళ్‌పై నమ్మకంతో ఆర్సీబీ అతడి (%=శీఝుశ్రీ జష్ఠుశ్రీశ్రీవఅస్త్రవతీం దీవఅస్త్రుశ్రీబతీబ%) బంతినిచ్చింది. అనుకున్నట్లుగానే ధోనీని ఔట్ చేసి మరీ తన జట్టును గెలిపించాడు. 12 పరుగులే ఇచ్చి ఆర్సీబీ విజయంలో కీలక పాత్రతో హీరోగా మారిపోయాడు. గతేడాది సీఎస్కే ప్లేఆఫ్స్‌కు క్వాలిఫై కాకుండా చేయడంలో యశ్‌దే ప్రధాన పాత్ర. చివరి ఆరు బంతుల్లో 17 పరుగులు చేస్తే నాకౌట్‌కు వెళ్లేదే. అప్పుడు కూడా జడ్డూ, ధోనీనే క్రీజ్‌లో ఉన్నారు. మొదటి బంతికే సిక్స్ కొట్టినప్పటికీ తర్వాత ధోనీని బుట్టలో వేసి పెవిలియన్‌కు చేర్చాడు. చివరికి ఏడు పరుగులే ఇచ్చాడు. ఆర్సీబీని ప్లేఆఫ్స్‌కు చేర్చి.. సీఎస్కేను ఇంటికి పంపాడు.

### ఆ ఏడాది ఓ పీడకల

ఐపీఎల్‌లో ఒక్క సీజన్‌లో అద్భుతంగా ఆడితే కాసుల వర్షం, అవకాశాలు వెల్లువెత్తుతాయి. అదే, దారుణంగా విఫలమైతే మాత్రం ఫ్రాంచైజీలు ఏమాత్రం పట్టించుకోవు. రెండేళ్ల కిందట గుజరాత్ టైటాన్స్ తరఫున ఆడిన యశ్ పెద్దగా ప్రభావం చూపించలేదు. కోల్‌కతాపై ఒకే ఓవర్‌లో ఐదు సిక్స్‌లతో సహా 31 పరుగులు ఇచ్చి పెనుసంచలనంగా మారాడు. ఎన్నోనిద్రలేని రాత్రులు గడిపాడు. అదో పీడకలగా మారిందని యశ్ పలు సందర్భాల్లో వెల్లడించాడు. అక్కడి నుంచి కఠినంగా శ్రమించాడు.

### ఆర్సీబీ రిటైన్ లిస్ట్‌లో చోటు..

గతేడాది (2024) రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు వచ్చాడు. ఆ సీజన్‌లో మొత్తం 15 మ్యాచులు ఆడిన యశ్ దయాళ్ 15 వికెట్లు తీసి ఫర్వాలేదనిపించాడు. ఐపీఎల్ మెగా వేలానికి ముందు ఆర్సీబీ రిటైన్ లిస్ట్‌లో అనూహ్యంగా అతడి పేరు ఉండటం క్రికెట్ వర్గాలను ఆశ్చర్యపరిచింది. సిరాజ్‌ను కాదని.. యశ్‌ను అట్టిపెట్టుకోవడానికి కారణం ఏంటనేది అప్పుడు ఎవరికీ అంతుచిక్కలేదు. యశ్‌ను రూ.5 కోట్లకు ఆర్సీబీ రిటైన్ చేసుకుంది. ఇప్పుడు తన సత్తా ఏంటో నిరూపించాడు. ఎక్కువ వికెట్లు తీయకపోయినా.. అవసరమైన సందర్భాల్లో మ్యాచులను గెలిపించడం విశేషం. 11 మ్యాచుల్లో 10 వికెట్లు తీసిన అతడు మిడిల్, డెత్ ఓవర్లలో వికెట్లు తీయడం లేదా పరుగులను నియంత్రించి విజయాలను అందిస్తూ ముందుకు సాగుతున్నాడు. ఆరంభంలో జోష్ హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ ఉండటంతో తొలి ఓవర్లు వేసే అవకాశం యశ్‌కు రావడం లేదు. ఇప్పుడు చెన్నై సూపర్ కింగ్స్ (%జష్ట్రవఅఖుఱ ాబజూవతీ ఖఱఅస్త్రం%)పై నాలుగు ఓవర్లు వేసి 41 పరుగులు ఇచ్చి కేవలం ఒక్క వికెట్ మాత్రమే తీశాడు. అయినా, చివరి ఓవర్ ప్రదర్శనతో మరోసారి వార్తల్లో నిలిచాడు.

# ధోనీని ఔట్ చేయడం నా అదృష్టం: యశ్ దయాళ్

**ఆఖరి ఓవర్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ధోనీని ఔట్ చేసిన యశ్ దయాళ్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరును గెలిపించాడు. అప్పటి వరకు సీఎస్కే వైపు ఉన్న మ్యాచ్‌ను యశ్ తన అద్భుతమైన ఓవర్‌తో ఆర్సీబీ వైపు తిప్పాడు. మహీని ఔట్ చేయడం తన అదృష్టమని.. చివరి ఓవర్‌లో ఫోకస్ అంతా బౌలింగ్‌పైనే ఉంచానని అతడు చెప్పాడు.**



"చివరి ఓవర్ చాలా కీలకం. ఆ సమయంలో మరే ఇతర ఆలోచన పెట్టుకోలేదు. తర్వాత బంతిని ఎలా సంధించాలని ప్రణాళికలు సిద్ధం చేసుకున్నా. గతంలోనూ ఇలాంటి పరిస్థితుల్లో బౌలింగ్ చేసిన అనుభవం ఉంది. దానిని మదిలోకి తెచ్చుకున్నా. నేను చేయగలనని బలంగా నమ్మా. గతేడాది, ఇప్పటికి పెద్దగా తేడా లేదు. పిచ్‌లో మార్పు లేదు. అప్పుడు క్యాచ్ కాగా.. ఈసారి ఎల్బీగా పెవిలియన్‌కు చేర్చా. వికెట్ తీయడంలో మరే ఉద్దేశం లేదు. జట్టు గెలుపే మాకు ముఖ్యం. ధోనీని ఔట్ చేయడం నా కెరీర్‌లో అదృష్టంగా భావిస్తా. చివరి బంతికి నాలుగు పరుగులు అవసరమైనప్పుడు దూబె సింగిల్ మాత్రమే కొట్టాడు. అప్పటికీ మేం గెలిచామని అనుకోలేదు. దగ్గరలో ఉన్న బెతెల్‌ను బంతి విసరమని చెప్పా. మ్యాచ్ ముగిసేవరకూ సంబరాలు చేసుకోలేదు" అని యశ్ దయాళ్ వెల్లడించాడు.

### కోహ్లి సపోర్ట్‌గా నిలిచాడు: యశ్ తండ్రి చందర్‌పాల్

రెండేళ్ల కిందట గుజరాత్ టైటాన్స్‌కు ఆడుతూ యశ్ ఒకే ఓవర్‌లో ఐదు సిక్స్‌లు ఇచ్చాడు. ఆ తర్వాత ఏడాది ఆర్సీబీకి వచ్చేశాడు. అప్పుడు విరాట్ కోహ్లి చాలా ప్రోత్సహించినట్లు యశ్ తండ్రి చందర్‌పాల్ గుర్తు చేసుకున్నారు. "విరాట్ కోహ్లి చాలా మద్దతుగా నిలిచాడు. ఆర్సీబీలో యశ్ చేరాక .. తరచూ అతడికి ఫోన్ చేసేవాడు. ఒక్కోసారి యశ్ రూమ్‌కు వెళ్లిపోయేవాడు. 2024 సీజన్ గురించి తీవ్రంగా చర్చించేవారు. శ్రమిస్తూనే ఉండమని సూచనలిచ్చేవాడు. 'నేను నీతో ఉన్నా. చెలరేగు' అని భరోసా ఇచ్చాడు. చాలా స్వేచ్ఛ ఇచ్చేవాడు. నిర్భయంగా క్రికెట్ ఆడేందుకు అది చాలా దోహదపడింది" అని యశ్

# దయాళ్ 'వర్క్ ఎథిక్' సూపర్: దినేశ్ కార్తిక్

**చెన్నై సూపర్ కింగ్స్‌పై 2 పరుగుల తేడాతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయం సాధించింది. యశ్ దయాళ్ చివరి ఓవర్‌ను అద్భుతంగా సంధించాడు. ధోనీని ఔట్ చేసి ఆర్సీబీ గెలుపులో కీలక పాత్ర పోషించాడు. యశ్ బౌలింగ్ ప్రదర్శనపై ఆర్సీబీ మెంటార్ దినేశ్ కార్తిక్ ప్రశంసల వర్షం కురిపించాడు. మ్యాచ్ అనంతరం యశ్ 'వర్క్ ఎథిక్'పై డీకే మాట్లాడాడు.**



"వర్క్ ఎథిక్.. చాలా మంచి పదం. భారత్‌లో అత్యుత్తమ ఆటగాళ్లలో యశ్ దయాళ్ కూడా ఉంటాడు. యువ క్రికెటర్లలో మీరు ఓ విషయం గమనించి ఉంటారు. వారు తెరవెనుక చాలా కష్టపడి పనిచేస్తారు. యశ్ చాలా శ్రద్ధగా పనిచేసే క్రికెటర్. జట్టు సమావేశానికి వచ్చినప్పుడు ఓ కాగితం తీసుకొచ్చి ఏం చేయాలనుకుంటున్నాడో రాసుకునేవాడు. అమలు చేయడంలో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదురు కావచ్చు. ప్రయత్నం చేయడంలో ఏమాత్రం వెనక్కి తగ్గడు. ఎప్పుడూ తనకంటూ ప్రణాళికలు ఉంటాయి. ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉండటం వల్లే అతడిని రిటైన్ చేసుకొన్నాం" అని దినేశ్ కార్తిక్ వెల్లడించాడు.

### దయాళ్‌ను పొగడటం వారికి నచ్చకపోవచ్చు: ఇయాన్ బిషప్

"ఈ కుర్రాడి గురించి నేనొక స్టోరీ చెబుదామనుకుంటున్నా. ఓ షాపింగ్ మాల్‌లో అతడిని కలిశా. నా దగ్గరకు వచ్చి పరిచయం చేసుకున్నాడు. కెరీర్ ఎలా సాగుతోంది? అని అడిగా. పెద్దగా సంతోషం ఏమీ లేదని బదులిచ్చాడు. రెండేళ్ల కిందట జరిగిన ఘటన నుంచి కోలుకుని ముందుకు సాగాలని ప్రతి కామెంటేటర్ చెప్పినవారే. నేనుకూడా అదే సలహా ఇచ్చా. దానికి స్పందిస్తూ 'యస్ సర్' అన్నాడు. సీఎస్కేతో మ్యాచ్‌లో తీవ్ర ఒత్తిడి ఉన్నప్పటికీ.. గొప్పగా పోరాడాడు. యశ్‌ను పొగడటం సీఎస్కే ఫ్యాన్స్‌కు నచ్చకపోవచ్చు. గతేడాది ఆ జట్టు ప్లేఆఫ్స్‌నకు వెళ్లకుండా యశ్ అడ్డుగా నిలిచిన సంగతి వారికి గుర్తుండే ఉంటుంది" అని విండీస్ క్రికెట్ దిగ్గజం ఇయాన్ బిషప్ వ్యాఖ్యానించాడు.

# కోల్‌కతా నిలిచేనా?



కోల్‌కతా:


**ఐపీఎల్-18లో ప్లేఆఫ్స్ రేసు పోటాపోటీగా మారుతున్న వేళ.. ఆదివారం కీలక సమరాలకు రంగం సిద్ధమైంది. 8 ఓటములతో ఇప్పటికే ప్లేఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించిన రాజస్థాన్.. 10 మ్యాచ్‌ల్లో నాలుగు విజయాలే సాధించిన కోల్‌కతా ఢీకొనబోతోంది. మధ్యాహ్నం ఈడెన్ గార్డెన్స్‌లో మొదలయ్యే ఈ మ్యాచ్‌లో ఓడితే కేకేఆర్ పనైపోయినట్లే. గెలిస్తేనే ఆ జట్టు రేసులో ఉంటుంది. గత మ్యాచ్‌లో దిల్లీని ఓడించి ప్లేఆఫ్స్ ఆశల్ని కోల్‌కతా సజీవంగా ఉంచుకుంది. అయితే ఓడినా పోయేదేమీ లేని రాజస్థాన్ ఈ మ్యాచ్‌లో తెగించి ఆడే అవకాశముంది. మెరుపు సెంచరీ తర్వాత డకౌటైన వైభవ్ సూర్యవంశీ.. ఈ మ్యాచ్‌లో ఎలా ఆడతాడన్నది ఆసక్తికరం.**

ధర్మశాలలో రాత్రి మ్యాచ్‌లో లఖ్‌నవూను పంజాబ్ ఢీకొనబోతోంది. ఈ రెండు జట్లూ పది మ్యాచ్‌లు ఆడాయి. పంజాబ్ 6 విజయాలు సాధించగా.. లఖ్‌నవూ అయిదు నెగ్గింది. ప్లేఆఫ్స్ రేసులో ముందంజ వేయాలంటే రెండు జట్లకూ ఈ మ్యాచ్ గెలవడం కీలకం. పేలవ ఫామ్‌లో ఉన్న లఖ్‌నవూ కెప్టెన్ రిషబ్ పంత్‌పై అందరి దృష్టీ నిలిచి ఉంది. కీలక పోరులో అతను సత్తా చాటి జట్టును గెలిపిస్తాడేమో చూడాలి.

# ఆసియాకప్‌లో పాకిస్థాన్ కష్టమే

ముంబయి:

పహల్గాంలో ఉగ్రదాడి నేపథ్యంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ భవిష్యత్తుపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ సందేహం వ్యక్తం చేశాడు. ఈ ఏడాది భారత్, శ్రీలంక ఆతిథ్యమివ్వనున్న ఆసియాకప్‌లో పాకిస్థాన్ ఉండకపోవచ్చని అన్నాడు. "బీసీసీఐ ఎప్పుడూ భారత ప్రభుత్వం చెప్పినట్లే చేస్తుంది. ఆసియాకప్ అందుకు భిన్నంగా ఉంటుందని నేననుకోను. భారత్, శ్రీలంక ఆ టోర్నీకి ఆతిథ్యమిస్తున్నాయి. అప్పుడు పరిస్థితులు ఎలా ఉంటాయన్న దానిపై అంతా ఆధారపడి ఉంటుంది. నాకైతే ఆ టోర్నీలో పాకిస్థాన్ ఉండదనిపిస్తోంది" అని గావస్కర్ చెప్పాడు. "ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)ను రద్దు చేసి.. మూడు దేశాల టోర్నీమెంట్‌ను నిర్వహించవచ్చు కూడా. యూఏఈ లేదా హాంకాంగ్‌లతో నాలుగు దేశాల టోర్నీని ఆడొచ్చు. ఏసీసీని రద్దు చేసే అవకాశాలు ఎక్కువే" అని అన్నాడు.



# మ్యాక్సీ ఔట్.. 'బిగ్‌బాష్' టాప్ స్కోరర్‌తో పంజాబ్ రిప్లేస్‌మెంట్



ఐపీఎల్ 2025 సీజన్ నుంచి పంజాబ్ కింగ్స్ ఆటగాడు గ్లెన్ మ్యాక్స్‌వెల్ వైదొలిగాడు. గాయం కారణంగా దూరమైన మ్యాక్సీ స్థానంలో ఆస్ట్రేలియా ఆటగాడు మిచెల్ ఓవెన్‌ను పంజాబ్ తీసుకుంది. రూ.3 కోట్లతో ఆ జట్టుతో జాయిన్ కాబోతున్నాడు. 2024-25 సీజన్‌లో బిగ్‌బాష్ లీగ్ టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హెబార్ట్ హరికేన్స్ తొలిసారి విజేతగా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. 200 స్ట్రైక్‌రేట్‌తో 452 పరుగులు చేశాడు.

ప్రస్తుతం మిచెల్ పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో పెషావర్ జాల్మీ జట్టుకు ఆడుతున్నాడు. బాబర్ అజామ్ కూడా ఇదే టీమ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మిచెల్ ఎంపికపై ఐపీఎల్ కమిటీ ఓ ప్రకటన విడుదల చేసింది. " పంజాబ్ కింగ్స్ ఆల్‌రౌండర్ మిచెల్ ఓవెన్‌ను తీసుకుంది. గ్లెన్ మ్యాక్స్‌వెల్ స్థానంలో అతడిని ఎంపిక చేసింది. వేలికి గాయం కావడంతో ఐపీఎల్‌లో మిగతా మ్యాచులకు మ్యాక్సీ దూరం కానున్నాడు. ఆస్ట్రేలియాకు చెందిన మిచెల్ ఓవెన్ 34 టీ20లు ఆడి 646 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు ఉన్నాయి. పది వికెట్లూ తీశాడు" అని వెల్లడించింది.

CINIMA NEWS
https://epaper.teluguraastram.com

తెలుగురాష్ట్రం దినపత్రిక



# హ్యాట్రిక్ కాంబో.. సెట్ అయ్యిందా!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా కొత్త సినిమా సెట్స్ మీదకెళ్లనుంది. అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్న ఈ సినిమాకు సాహు గారపాటి, సుస్మిత కొణిదెల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమా ప్రారంభమైంది. త్వరలో రెగ్యులర్ షుటింగ్‌కు వెళ్లనుంది. ప్రస్తుతం ఇతర ఆర్టిస్ట్‌ల సెలెక్షన్‌లో ఉన్నారు టీమ్. ఈ సినిమాలో చిరుకి జోడీగా ఇద్దరు కథానాయికలు కనిపించ నున్నట్లు ఇప్పటికే చిత్ర బందం నుంచి హింట్ అందింది. అందులో ఓ పాత్ర కోసం నయనతారను సెలెక్ట్ చేసే దిశగా అనిల్ రావిపూడి ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ విషయమై నయన్‌తో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. గతంలో వీరిద్దరూ సైరా నరసింహారెడ్డి, 'గాడ్ ఫాదర్' సినిమాల్లో కనిపించారు. ఇక ఈ చిత్రంలో మరో హీరోయిన్ పాత్రకు యువ కథానాయికను ఖరారు చేయనున్నట్లు సమాచారం. అనిల్ స్టైల్ వినోదం, యాక్షన్, కుటుంబ అంశాలతో అల్లుకున్న కథతో రూపొందనున్న చిత్రమిది. ఇందులో శివ శంకర వరప్రసాద్‌గా తన ఒరిజినల్ పేరుతో ఉన్న పాత్రలో కనిపించనున్నారు ంజీవి. ీరో వెంకటేశ్ కూడా ఇందులో అతిథి పాత్రలో కనిపిస్తారని సమాచారం.

# కాంబో రిపీట్ అవుతుందా!



రాహుల్ సాంకృత్యాన్ దర్శకత్వంలో విజరు దేవరకొండ ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో రష్మిక మందన్న హీరోయిన్‌గా నటిస్తున్న వార్తలు కొన్ని రోజులుగా వినిపిస్తున్నాయి. ఇప్పుడు ఈ వార్తలను నిజం చేస్తూ మూవీ టీమ్ హింట్ ఇచ్చింది. ఈ మేరకు మొదట మైత్రి మూవీ మేకర్స్, డైరెక్టర్ రాహుల్ సాంకృత్యాన్ %ఎవీమీావింవవ% అంటూ 'ఎక్స్' వేదికగా రష్మికను ట్యాగ్ చేశారు. దీనిపై స్పందించిన రష్మిక 'యస్ గార్సు' అంటూ రిప్లై ఇచ్చింది.

# జూలై 4న నితిన్ "తమ్ముడు" విడుదల

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ "తమ్ముడు". ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ రోజు దర్శకుడు శ్రీరామ్ వేణు పుట్టిన రోజు సందర్భంగా "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేశారు. జూలై 4న ఈ సినిమాను రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా రిలీజ్ చేసిన ఓ స్పెషల్ వీడియో క్రియేటివ్ గా, ఎంటర్ టైనింగ్ గా ఉండి ఆకట్టుకుంటోంది. "తమ్ముడు" మూవీ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ డిఫరెంట్ గా ప్లాన్ చేశారు మేకర్స్. ఈ చిత్రంలో నటించిన వివిధ భాషలకు చెందిన యాక్టర్స్ స్వసిక విజయన్, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, లయ, బేబి శ్రీరామ్ దీత్య ఒక్కొక్కరుగా డైరెక్టర్ శ్రీరామ్ వేణు దగ్గరకు వస్తారు. వీళ్లు తనకు బర్త్ డే విశెస్ చెప్పేందుకు వచ్చారని శ్రీరామ్ వేణు అనుకోగా%ూ%వాళ్లు మాత్రం "తమ్ముడు" సినిమా రిలీజ్ ఎప్పుడు ?, ప్రమోషన్ ఎప్పుడు బిగిన్ చేస్తారు ? అడుగుతారు. సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టాలీవుడ్ లోకి అడుగుపెడుతున్న లయ. 'తన పోస్టర్ కూడా రిలీజ్ చేయలేదు, రిలీజ్ డేట్ చెప్పడం లేదు' అని అడుగుతుంది. చివరలో బేబి శ్రీరామ్ దీత్య కూడా 'నేను థర్డ్ క్లాస్ లో ఉన్నప్పుడు మూవీ స్టార్ట్ చేశారు, ఇప్పుడు నేను ఫిఫ్త్ క్లాస్ చదువుతున్నా, మూవీ రిలీజ్ డేట్ ఎప్పుడు '? అని అడుగుతుంది. దీంతో డైరెక్టర్ శ్రీరామ్ వేణు వాళ్లకు ఏం చెప్పాలో తెలియక మీకు ఇన్ఫామ్ చేస్తానంటూ పంపిస్తారు. చివరలో ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ శ్రీరామ్ వేణు బర్త్ డే కేక్ కట్ చేయడంతో పాటు జూలై 4న "తమ్ముడు" మూవీ రిలీజ్ అంటూ ప్రకటిస్తారు. మంచి ఫన్ తో డిజైన్ చేసిన ఈ వీడియో క్రియేటివ్ గా ఉండి ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది.

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్ లో "తమ్ముడు" సినిమా వస్తుండటం సినీ ప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ను "తమ్ముడు" సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు.

నటీనటులు - నితిన్, లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, బేబీ శ్రీరామ్ దిత్య, తదితరులు

**టెక్నికల్ టీమ్**

సినిమాటోగ్రఫీ %-% కేవీ గుహన్
ఎడిటింగ్ %-% ప్రవీణ్ పూడి
మ్యూజిక్ %-% అజనీష్ లోకనాథ్
పీఆర్వో %-% వంశీ కాకా, జీఎస్ కే మీడియా
బ్యానర్ %-% శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్
నిర్మాత %-% దిల్ రాజు, శిరీష్
రచన -దర్శకత్వం %-% శ్రీరామ్ వేణు






# యువరాణిలా నభా నటేష్..

# బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ తల్లి మృతి

బాలీవుడ్ నటుడు అనిల్ కపూర్ తల్లి నిర్మల్(90) శుక్రవారం సాయంత్రం ముంబైలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో వృద్ధాప్య సంబంధిత వ్యాధుల కారణంగా మరణించారు. వయసు సంబంధిత సమస్యల వలన ఆమెను కొన్ని రోజుల క్రితం కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో చేర్పించారు. నిర్మల్ కపూర్ శుక్రవారం సాయంత్రం 5:20 గంటల ప్రాంతంలో మరణించినట్లు సమాచారం. ఆమె అంత్యక్రియలు శనివారం ఉదయం పవన్ హన్స్ శ్మశానవాటికలో జరుగుతాయని తెలుస్తోంది. నిర్మల్ కపూర్ చిత్ర నిర్మాత సురిందర్ కపూర్‌ను వివాహం చేసుకున్నారు. వారికి అనిల్, రీనా, బోనీ, సంజయ్ నలుగురు పిల్లలు ఉన్నారు. ఆమె మనవరాళ్లలో సోనమ్ కపూర్, రియా, హర్షవర్ధన్, అర్జున్, జాన్వి, ఖుషి మరియు అన్షుల, షానయ, జహాన్ మరియు మోహిత్ మార్వా ఉన్నారు.



# ఓవర్సీస్‌లో హిట్ 3 మూవీ హవా




కథానాయకుడు నాని నటించిన హిట్ 3 మూవీ మనదేశంతోపాటుగా విదేశాల్లోనూ ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంటోంది. గురువారంనాడు విడుదలైన ఈ సినిమా పైరసీ బారిన పడినా థియేటర్లలో ప్రేక్షకులు కూడా చూస్తున్నారు. ఈ క్రమంలోనే నాని మరో రికార్డు సాధించారు. గత కొన్నాళ్ల నుంచి తన ప్రతి సినిమాతో ఆకట్టుకుంటున్న నాని ఓవర్సీస్‌లోనూ తెలుగు ప్రేక్షకులను బాగా ఎంటర్‌టైన్ చేస్తున్నారు. హిట్ 3తో వరుసగా 11వ సారి మిలియన్ మార్క్ వసూళ్లు సాధించారు. ఈ క్రమంలోనే మహేష్‌బాబు సరసన చేరారు. మరోవైపు 5 కంటే ఎక్కువగా 1.5 మిలియన్ డాలర్ వసూళ్లు సాధించిన కథా నాయకుడిగా నిలిచారు. ఈ లిస్టులో ఇంతకుముందు మహేష్‌బాబు, ప్రభాస్, అల్లు అర్జున్, ఎన్టీఆర్ ఉన్నారు. ఇప్పుడు నాని కూడా చేరిపోయారు. త్వరలోనే 'ద పారడైజ్' అనే మూవీలో నటించ బోతున్నారు.ఇది పూర్తయ్యాక డైరెక్టర్ సుజీత్‌తో ఇంకో మూవీ చేయబోతున్నారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339